ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సదుపాయాన్ని అందించేందుకు హైదరాబాద్ , రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వివిధ బ్యాంకులతో అవగాహన ఒప్పందాలు జరిగాయి.

2. కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమా న్ని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ , కర్ణాటక సీఎం డీకే శివకుమార్ , తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి , ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ప్రారంభించారు.

3. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఖచ్చితమైన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పారదర్శకమైన , రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు.

4. జూన్ లో జరిగిన తెలంగాణ **SSC** అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి.

**MoU**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సదుపాయాన్ని అందించడానికి ఈ సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో, ఆసక్తిగల బ్యాంకులతో ఈ ఒప్పందం ఖరారు చేస్తారు.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పలువురు ఇతర రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఈ కార్యక్రమం ప్రస్తుతం కొనసాగుతోంది. కాగా, ఇది రాష్ట్ర కార్మిక శక్తికి ఆర్థిక భద్రతను నిర్ధారించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా పేర్కొంటున్నారు.

**DESK**

**TUNGABHADRA PROJECT:**

కర్ణాటకలోని హాస్పెట్‌లో జరిగిన తుంగభద్ర ప్రాజెక్టు కార్యక్రమంలో కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. 2024 ఆగస్టు వరదల్లో 19వ గేటు కొట్టుకుపోవడంతో, నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా 51 కోట్ల రూపాయల వ్యయంతో ఈ గేట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని , ముఖ్యంగా మూడు రాష్ట్రాల్లో తాగునీటి , సాగునీటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**DESK**

**నషా ముక్త్ సప్తాహ్**

మహబూబ్ నగర్ జిల్లా లో ని స్టేడియం గ్రౌండ్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు "నషా ముక్త్ సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జానకి హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ, శిశు సంక్షేమ అధికారి జరీనా మాట్లాడుతూ... మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

Byte: జరీనా, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి

పిటిసి, మహబూబ్ నగర్

**నషాముక్త్ భారత్ అభియాస్ బైట్**

డ్రగ్స్, మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు బానిసలవ్వకుండా ఉత్తమమైన మార్గంలో భవిష్యత్తును తీర్చుదిద్దుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. నషాముక్త్ భారత్ అ భియాన్ కార్యక్రమంలో భాగంగా క్రీడలు , యువజన సర్వీసుల శాఖ , ఈగల్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు వనపర్తి జిల్లా లో 2కే రన్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ : వినోద్ కుమార్,వనపర్తి జిల్లా

పిటిసి, వనపర్తి

**TUMMALA:**

వైద్య సేవలు, సౌకర్యాలు, పరిశుభ్రత, మందుల లభ్యతను తనిఖీ చేయడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకస్మికంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడి సౌకర్యాలను సమీక్షించిన మంత్రి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రోగులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే , ప్రజారోగ్య సేవలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**PTC, KMM**

**PONGULETI:**

పేదల జీవనోపాధికి ఆటంకం కలగకుండా , వారి పని ప్రదేశాలకు సమీపంలో పది అంతస్తుల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడం ద్వారా వారి గృహ కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంత్రి ఈ ప్రాజెక్టును సమీక్షిస్తూ , ఈ ఏడాది క్యూర్ ( CURE) ఫ్రేమ్‌వర్క్ కింద ఒక్కో నియోజకవర్గానికి 500 ఇళ్లతో ప్రారంభించి లక్ష ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

**DESK**

**RAMCHANDER RAO:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( SIR) అనేది ఖచ్చితమైన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పారదర్శకమైన , రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ చొరవ కాదని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు కూడా పాల్గొనాలని ముఖ్యమంత్రి కోరిన నేపథ్యంలో, ఓటర్ల తొలగింపుపై కాంగ్రెస్ , బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను ఆయన తప్పు పట్టారు. ఇది ఆ పార్టీల ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నకిలీ లేదా చట్టవిరుద్ధమైన ఓట్ల నమోదులను తొలగించడంలో అధికారులకు సహకరించాలని ఆయన పౌరులను, పార్టీ ప్రతినిధులను కోరారు.

**DESK**

**SIR:**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నేడు ప్రారంభమైంది. ఇది వచ్చే నెల 24వ తేదీ వరకు కొనసాగుతుంది. బూత్ స్థాయి అధికారులు నేరుగా ఇళ్లకు వెళ్లి ఓటరు వివరాలను సేకరించి , కొత్త ఫారాలను పంపిణీ చేస్తారు. ఇందుకోసం మ్యాపింగ్ కొరకు 2002 నాటి ఓటర్ల జాబితాతో పాటు పాత ఓటరు జాబితాను కూడా ప్రాతిపదికగా ఉపయోగిస్తారు.

**DESK**

**SSC:**

జూన్ లో జరిగిన తెలంగాణ **SSC** అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం ఉత్తీర్ణత శాతం 82.61 శాతంగా నమోదైంది. పరీక్షకు 27 వేల 857 అభ్యర్థులు హాజరవ్వగా, 23 వేల 13 మంది ఉత్తీర్ణులయ్యారు. 81.29 బాలుర ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే , బాలికల 84.87 ఉత్తీర్ణత శాతంతో బాలురను అధిగమించారు. జయశంకర్ భూపాలపల్లి , సిద్దిపేట, ములుగు జిల్లాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, వికారాబాద్ జిల్లాలో అత్యల్పంగా 44.43 ఉత్తీర్ణత శాతం నమోదైంది.

**DESK**

**PONNAM:**

హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్  ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా హిల్స్ లోని వెంకటేశ్వర కాలనీలో , ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓట్ల తొలగింపును నివారించడానికి బూత్ స్థాయి అధికారులు అందించిన ఓటరు నమోదు పత్రాలను పౌరులు పూరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం జూలై  24 వరకు కొనసాగుతుందని, ముసాయిదా జాబితా జూలై  31న విడుదల అవుతుందని ఆయన పేర్కొన్నారు.

**PTC, HYD**

**BANDI:**

పౌరుల బాధ్యతను తెలియజేస్తూ కరీంనగర్ కార్పొరేషన్ డ్రైన్‌ల నుండి భారీగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న ఫోటోలను  కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంచుకున్నారు. పేరుకుపోయిన ఈ వ్యర్థాలు ప్రజల నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని, కోర్ట్ జంక్షన్  ట్రినిటీ కాలేజ్ వంటి రద్దీ ప్రాంతాలలో పారవేసిన ప్లాస్టిక్ సీసాలు,   కప్పులు దశాబ్దాలుగా డ్రైనేజీ వ్యవస్థను ఎలా మూసివేశాయో ఆయన తెలియచెప్పారు.

**PTC, KMN**

**TPCC:**

టీపీసీసీ  అధ్యక్షుడు  మహేష్ కుమార్ గౌడ్  -  డిసిసి అధ్యక్షుడు మోతా రోహిత్ అధ్యక్షతన నారాయణగూడలో జరిగిన "చాత్రోన్ కి గూంజ్" విద్యార్థి ప్రదర్శన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సామాజిక , విద్యా, సాంకేతిక అభివృద్ధిపై వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు.  యువత సృజనాత్మకతను మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసిస్తూ… వారి ఆలోచనలు దేశ భవిష్యత్తుకు మార్గమని పేర్కొన్నారు.

**PTC, HYD**

**GADDAM:**

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , శాసనసభ్యుడు అరికెపూడి గాంధీలతో కలిసి నానక్‌రామ్‌గూడలో ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, ఇంప్లాంట్ సెంటర్‌ను ప్రారంభించారు. తెలంగాణ ఒక ప్రముఖ మెడికల్ హబ్ గా ఆవిర్భవించడంపై స్పీకర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి పవిత్రతను వివరించారు. అధునాతన స్థానిక సౌకర్యాలు అంతర్జాతీయంగా ఈ నగరానికి చికిత్స నిమిత్తం వచ్చే వారిని ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.

**PTC, HYD**

**ఒద్యారం పాఠశాల**

కరీంనగర్ జిల్లా, గంగాధర మండలానికి చెందిన ZPHS ఓద్యారం పాఠశాల SHVR-2025-26 కు గాను జాతీయ స్థాయిలో 23వ ర్యాంకు, రాష్ట్రంలో 5వ ర్యాంకు సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ఎమ్మెల్యే డా. మెడిపల్లి సత్యం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం గంగాధర మండలానికే కాకుండా మొత్తం చొప్పదండి నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు.

PTC, KRMR

**నల్లగొండలో సీఎం సభ**

ఈనెల 28న నల్గొండ జిల్లాలో ఎన్ జీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి మాట్లాడుతూ... సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పిటిసి, నల్గొండ

**పోచారం శ్రీనివాసరెడ్డి**

అర్హులైన ప్రతి ఒక్క ఒక్కరూ తప్పనిసరిగా త మ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, తప్పులు ఉంటే అప్‌డేట్ చేయించుకోవాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ( SIR) ప్రక్రియలో భాగంగా కుటుంబసమేతంగా పాల్గొని , ఓటు హక్కు వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, అర్హులైన ప్రతి ఒక్క ఓటరు బాధ్యతతో SIR ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పిటిసి, కామారెడ్డి

**ఆది శ్రీనివాస్**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

పిటిసి, సిరిసిల్ల